

రోటరీక్లబ్ 'ఐ బ్యాంక్' ప్రారంభోత్సవంలో, రోటరీ మాజీ గవర్నర్ జెవి రెడ్డి, ఎమ్పీ మాగుంట సుబ్బరామరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శులు కొండా బలరామరెడ్డి, డి పి హరిబాబు.

# సహకార సంఘాల ఎన్నికల్లో అపవిత్ర కలయికలు !

వినాయకుడి పెళ్ళికి అసలు సిసలు ఉపమానంగా వాయిదాల మీద వాయిదాలు పడుతున్న సహకార సంఘాల ఎన్నికలు మొదలు కాబోతున్నాయి. ఇప్పటికీ ఈ ఎన్నికలు జరుగుతాయని ఎవరికీ నమ్మకం లేదు. నామినేషన్ల తర్వాత కూడా ఎన్నికలు రద్దు చేసుకున్న ఘనత చరిత్ర వుంది వీటికి. సహకార సంస్థల నిర్వహణలో ప్రభుత్వ చిత్తశుద్ధి సైతం సందేహాస్పదమే. ప్రభుత్వ నేతలకు నిజంగా ఈ ఎన్నికలు నిర్వహించాలన్న తలంపు వుందా, లేక కోర్టుల చీకాకులు తప్పించుకోవడానికి ఎన్నికలు జరిపించబోతున్నట్లు నటిస్తున్నారా అన్నది కూడా సమాధానం దొరకని ప్రశ్నగా అందరినీ వేధిస్తున్నది. నేతల తీరూ అట్లనే వుంది.

పరిస్థితిని ఒక్కసారి పరికించి చూస్తే ఎన్నిక జరిగేందుకంటే, నిల్చి పోయేందుకే వాతావరణం అనుకూలిస్తుందా అన్పిస్తున్నది. మొట్ట మొదటిది తెలంగాణాలో నక్సలైట్ల సమస్య. తొమ్మిది తెలంగాణా జిల్లాలో ఈ రోజు వరకు ఎన్నికలు జరిపే వాతావరణం లేదు. ఏ ఎమ్మెల్యే లేదా మండలాధ్యక్షుడు, లేదా పార్టీల నాయకులు గ్రామాలకు వెళ్లి, తిరిగి, ఓట్లు అడిగే పరిస్థితి లేదు. ఒకవేళ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినా, అది నక్సలైట్ల ఏరివేతలో పోలీసులకు చీకాకు కల్పిస్తుంది. ఒకసారి ఎమ్మెల్యేలు ఎన్నికల యంత్రాంగంలో వేలు పెడితే, వారు పోలీసు జరిపే ప్రతి అరెస్టునూ ప్రతిఘటించడం, ప్రశ్నించడం మొదలు పెడతారు. అది పోలీసులకు ఇష్టం లేదు. అందువల్ల వీరిద్దరూ సహకార ఎన్నికల పట్ల విముఖంగానే వున్నారు. తెలంగాణా జిల్లాలలో ఎన్నికలు జరపలేని పక్షంలో ఆంధ్రలో కూడా వాయిదా పడక తప్పదు.

ఇద్దరు సభ్యురాళ్ల నామినేషన్ వంటి లోపాలు చట్టంలో చాలా వున్నాయి. వీటిపై ఏ నిముషం లోనైనా కోర్టు అభ్యంతరాలు తలెత్తే ప్రమాదం వుంది.

ఈ అనిశ్చిత పరిస్థితి వల్లనే నామినేషన్లకు గడువు సమీపించినా

## జాగ్రత్త పడకుంటే తెలుగు పిల్లి వుంది జాగ్రత్త !

ఎవరిలో ఉత్సాహం లేదు. నాయకులలోనేకాదు– గ్రామాలలో అభ్యర్థులకు కూడా లేదు. కాని నామినేషన్లు వేయకుంటే, ఒకవేళ ఎన్నిక అనుకున్న ప్రకారం జరిగిపోతే తాము అన్యాయమై పోతాయనే భయంతో ఎన్నికలకు సిద్ధమౌతున్నారు.

సహకార ఎన్నికల అంతిమ ధ్యేయం – ఏ పార్టీకైనా నాయకుడికైనా, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు అధి పత్యమే ఆ పద వి పై ఆశ

కొరవ 7 పేజిలో

# గూడూరు బైపాస్ పద్మవ్యూహంతో ఇంకెంత కాలం బాధలు పడాలి ?

గూడూరు బైపాస్ రోడ్డులో పెట్రోలు బంకు కూడలి దగ్గర ట్రాఫిక్ అబందర నేషనల్ [illegible] ట్రాఫిక్‌కు పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ కూడలిలో ఒక పెట్రోలు బంకు వుంది. కాఫీ హోటళ్ళు, కిళ్ళీ బంకులు, టైర్ రిట్రేడింగ్ షాపులు, రంపపు మిల్లు ఒకటి, లారీ వెయింగ్ బ్రిడ్జి, సైకిల్ రిపేర్ అంగళ్ళు, టైరు పంక్చర్ వేసేవారు ఆ కూడలిని చుట్టుముట్టేసివున్నారు. ఆర్‌టిసి బస్టాండు దగ్గరలోనే వుంది. లారీలు, కార్లు, రిక్షాలు, ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు అన్నీ ఏదో ఒక కారణంతో అక్కడ నిలుస్తున్నాయి. వీటిని నిలపడంలో ఒక పద్ధతి వుండదు ; ఎవరిష్టం వచ్చినట్లు వారు రోడ్డుకు అడ్డంగా పెట్టేస్తున్నారు. ఫలితంగా తరచు ట్రాఫిక్ స్తంభించిపోతున్నది. వారంలో కనీసం నాలుగు రోజులు [illegible] గంటల తరబడి వాహనాలు నిల్చిపోతున్నాయి. ఇంకొక సమస్య – రోడ్డుకు అడ్డంగా లారీలు

## జిల్లావార్తలు

నిలపడంవల్ల ట్రంకురోడ్డులో నడిచే వాహనాలకు ఎదురుగా ఏ బండి వస్తున్నదో దగ్గరికి వచ్చే వరకు కన్పడదు. లారీల మధ్య నుంచి పరుగెత్తేవారు అసలు కన్పడరు. ఫలితంగాతరచూ ఘోరప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సెంటర్ దాటినంత వరకు పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లు వుంటుంది పరిస్థితి. ట్రాఫిక్ జామ్ అయినప్పుడు తప్ప పోలీసులు రారు. ఎప్పటికప్పుడు చిక్కుముడి పడిన ట్రాఫిక్‌ను సరిదిద్దడం కంటే, ఒక కానిస్టేబిల్‌ను అక్కడ పెట్టి రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలవకుండా చేస్తే ప్రయోజనం. గూడూరు డిఎస్‌పి గారు ఆలోచించాలి ఆక్రమణలనూ తొలగించాలి. అప్పటికి కాని ట్రాఫిక్ బాధలు తీరవు.

## గూడూరు హిందీ ప్రేమీ మండలి

గూడూరు హిందీ ప్రేమీ మండలి సర్వ సభ్య సమావేశం 31 తేది జరిగింది. డాక్టర్. వై.జె. ప్రభాకర

కొరవ 7 పేజిలో

# సంస్మరణ



జననం. 17-8-1908 మరణం. 31-12-1987

మా తండ్రి

**భీమవరపు సుబ్బరాయులు నాయుడు గారు**

స్వర్గస్థులై నాలుగు సంవత్సరాలు గడచింది.

వారి స్మృతులను అనుదినం

మా హృదయాలలో సంస్మరిస్తూ

భీమవరపు ఆదిశేషయ్య నాయుడు

స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు, హైదరాబాద్

మరియు కుటుంబ సభ్యులు

# కొత్త రెవిన్యూ గ్రూపుల జాబితా

గత వారం కొరవ

## కొడవలూరు

గొట్లపాళెం: గొట్లపాళెం; కొత్తవంగల్లు గ్రూప్ – I : కొత్తవంగల్లు; కొత్త వంగల్లు గ్రూప్– II : కొత్తవంగల్లు; కొత్తవంగల్లు గ్రూప్ – : కొత్త వంగల్లు ; :గండవరం గ్రూప్ – I ; గండవరం ; గండవరం గ్రూప్ – II : గండవరం ; కొడవలూరు గ్రూప్ – I ; కొడవలూరు; కొడవలూరు గ్రూప్ – II : కొడవలూరు : నాయుడుపాళెం : నాయుడు పాళెం; బొడ్డువారిపాళెం గ్రూప్ – I: బొడ్డువారిపాళెం; బొడ్డువారి పాళెం గ్రూప్ – II : బొడ్డువారిపాళెం ; తలమంచి గ్రూప్ – I : తలమంచి ; తలమంచి గ్రూప్ – II : తలమంచి ; దామేగుంట : దామేగుంట; బసవాయపాళెం : బసవాయపాళెం ; వెంకన్నపురం : వెంకన్నపురం; గుండాలమ్మ పాళెం: గుండాలమ్మపాళెం; మానే గుంటపాడు: మానేగుంటపాడు ; అలూరుపాడు : అలూరుపాడు ;

కొరవ 12 పేజిలో


శ్రద్ధాంజలి

కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

**శ్రీ పాలంకి రవీంద్రనాథ్ శేషన్**

19-12-91 తేది జరిగిన ప్రమాదంలో ఆకస్మికంగా మాకు దూరమైనారు. ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

సోదరులు

పి. రమేష్ చంద్ర – పి. రఘురామ్

పిన్నమ్మ – చిన్నాయన

ఎ. అరుంధతి – జి. రామచంద్రయ్య నాయుడు



ఆర్. ఓ. సి. నం. 15913/81 – ఎ :

నెల్లూరు, తే.7. 12. 91 ది

## పురపాలక సంఘ కార్యాలయము

**వేలము నోటీసు**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేనగా జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగులోని 16 వ నెంబరు షాపు రూములోని 15 ఐటముల సామాగ్రిని 10.1.92 తేది 3గంటలకు బహిరంగవేలము వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు సదరు షాపులోని వేలము వేయవలసిన సామగ్రి వివరములు ఆఫీసు పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. పాటలో పాల్గొనదలచిన వారు రూ. 1000/- లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. తదుపరి హెచ్చు పాటదారు కాంట్రాక్టు కమిటీ వారి అమోదము పొందిన తర్వాత మిగతా పైకము వెంటనే చెల్లించవలయును. ఏ కారణము చేతనైనను పాటను రద్దు పరచుటకు అమోదించుటకు కమీషనరుగారికి సర్వ అధికారము కలదు.

సం/-జి. రామనారాయణ రెడ్డి

కమీషనరు.

